**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయము**
**అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, రాజేంద్రనగర్, హైదరాబాద్ – 500 030.**
**2020-21 విద్యా సంవత్సరానికి డిప్లొమా కోర్సులలో ప్రవేశము కొరకు కౌన్సిలింగ్ తేదీల ప్రకటన**

**ప్రవేశ ప్రకటన నెం. 5502/ఎగ్జామ్స్/డిప్లొమ అడ్మిషన్స్/2020** **తేది: 21-10-2020**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయ పాలిటెక్నిక్‌లలో మరియు విశ్వవిద్యాలయం చేత గుర్తింపు పొందిన ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో రెండు సంవత్సరముల వ్యవసాయం, విత్తన సాంకేతిక పరిజ్ఞానం మరియు సేంద్రీయ వ్యవసాయంలో డిప్లొమా కోర్సులు మరియు మూడు సంవత్సరముల డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సునకు 2020-21 విద్యా సంవత్సరమునకు విశ్వ విద్యాలయ నోటిఫికేషన్ ప్రకారముగా ఇది వరకే **ఆన్‌లైన్‌లో** ధరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులను కౌన్సిలింగ్‌కు ఈ క్రింది పట్టికలో తెలుపబడిన తేదీలలో పిలవడం జరుగుచున్నది.

**ఈ క్రింద ఇవ్వబడిన పాలిసెట్-2020 ర్యాంకుల పరంగా అభ్యర్థి తన ఆన్‌లైన్ ధరఖాస్తులో పొందుపరచిన వివరాల ఆధారముగా, ప్రాస్పెక్టస్‌లో తెలిపిన ఎంపిక విధానము ప్రకారముగా ప్రవేశములు కల్పించబడును. కౌన్సిలింగ్ సమయములో అభ్యర్థి యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్‌లను పరిశీలించిన తరువాత మాత్రమే పాలిసెట్-2020 ర్యాంకుల మెరిట్ ప్రాతిపదికన రిజర్వేషన్ రూల్స్‌కు లోబడి అడ్మిషన్ ఇవ్వబడును.**

కౌన్సిలింగ్ జరుగు స్థలము : **యూనివర్సిటీ ఆడిటోరియం, రాజేంద్రనగర్, హైదరాబాద్**

| Date & Day | Categories | Polycet-2020 Ranks | Time |
|---|---|---|---|
| **27-10-2020 Tuesday** | All categories OC, BC-A, BC-B, BC-C, BC-D, BC-E, SC and ST | 56-2577 | 9.30 AM |
| | | 2618-4576 | 2.00 PM |
| **28-10-2020 Wednesday** | All categories OC, BC-A, BC-B, BC-C, BC-D, BC-E, SC and ST | 4622-7066 | 9.30 AM |
| | | 7071-8864 | 2.00 PM |
| **29-10-2020 Thursday** | All categories OC, BC-A, BC-B, BC-C, BC-D, BC-E, SC and ST | 8867-11287 | 9.30 AM |
| | | 11291-13122 | 2.00 PM |
| **31-10-2020 Saturday** | All categories OC, BC-A, BC-B, BC-C, BC-D, BC-E, SC and ST | 13188-15827 | 9.30 AM |
| | | 15836-17800 | 2.00 PM |
| **02-11-2020 Monday** | All categories OC, BC-A, BC-B, BC-C, BC-D, BC-E, SC and ST | 17802-20403 | 9.30 AM |
| | | 20412-22105 | 2.00 PM |
| **03-11-2020 Tuesday** | All categories OC, BC-A, BC-B, BC-C, BC-D, BC-E, SC and ST | 22122-24605 | 9.30 AM |
| | | 24621-26535 | 2.00 PM |
| **04-11-2020 Wednesday** | All categories OC, BC-A, BC-B, BC-C, BC-D, BC-E, SC and ST | 26544-29029 | 9.30 AM |
| | | 29063-30872 | 2.00 PM |

**అభ్యర్థులు కౌన్సిలింగ్ సమయంలో ఈ క్రింది ఒరిజినల్ సర్టిఫికెట్‌లను మరియు రెండు సెట్‌ల జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలి**

a. డౌన్‌లోడెడ్ ఆన్‌లైన్ అప్లికేషన్ ఫార్మ్
b. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (S.S.C.) వారు జారీ చేసిన ఉత్తీర్ణత పత్రము (SSC/Equivalent pass certificate)
c. పాలిసెట్-2020 ర్యాంక్ కార్డ్ మరియు హాల్ టికెట్
d. చదివిన స్కూలు నుండి ధృవీకరణ పత్రము (Study/Bonafide Certificate)
e. గ్రామీణ ప్రాంతంలో చదివిన ధృవీకరణ పత్రము (Non-Municipal Area study certificate) (Form-I)
f. బదిలీ సర్టిఫికెట్ (Transfer Certificate)
g. అభ్యర్థులు బి.సి., ఎస్.సి. లేక ఎస్.టి. వర్గాలకు చెందిన వారైతే కుల ధృవీకరణ పత్రము (Social status certificate)
h. స్వాభావికమైన అంగవైకల్యము (PH) కలవారైతే ఆ ధృవీకరణ పత్రము (Physically Challenged certificate)
i. Children of Armed Personnel వారైతే ఆ ధృవీకరణ పత్రము (CAP certificate)
j. ఎన్.సి.సి.లో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రము (NCC certificate)
k. క్రీడలలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం **(రాష్ట్ర / జాతీయ / అంతర్జాతీయ స్థాయి మాత్రమే)**
(Sports certificate of state /National/ International levels only)

## సూచనలు:-

1. విశ్వవిద్యాలయ నోటిఫికేషన్ **2020** ప్రకారము ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే కౌన్సిలింగ్‌కు హాజరు కావడానికి అర్హులు.
2. **పాలిసెట్-2020 ర్యాంకుల ప్రకారముగా నిర్దేశించిన తేదీలలో మాత్రమే అభ్యర్థిని కౌన్సిలింగ్‌కు అనుమతించబడును.**
3. ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు సమానమైన ర్యాంకు వస్తే వారికి పదవ తరగతి లేక తత్సమానమైన పరీక్షలో పొందిన గ్రేడ్ పాయింట్ ఆవరేజ్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగును.
4. ఒకవేళ ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు సమానమైన గ్రేడ్ పాయింట్ ఆవరేజ్ వచ్చిన యెడల మొదట సైన్సులోను, తరువాత గణితం, ఇంగ్లీష్, తెలుగు, సోషల్ మరియు హిందీలో ఉండే గ్రేడ్ పాయింట్లను బట్టి ఎంపిక నిర్ణయించబడును.
5. అప్పటికీ సమానమైన గ్రేడ్ పాయింట్ వచ్చిన యెడల అభ్యర్థి యొక్క పుట్టిన తేదీని ప్రాతిపదికగా పరిగణించబడును.
6. అభ్యర్థులు ఈ నోటిఫికేషన్‌ను వ్యక్తిగత సమాచారంగా పరిగణించవలెను.
7. కావలసిన సంఖ్య కంటే అధికంగా అభ్యర్థులను కౌన్సిలింగ్‌కు పిలవడము వలన పిలిచిన వారందరికీ సీటు వస్తుందని హామీ ఇవ్వలేము.
8. **వివిధ సామాజిక వర్గాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారము రిజర్వేషన్స్ అమలు చేయబడును. షెడ్యూల్‌లో పొందుపరిచిన తేదీలలో ప్రతి రోజూ కౌన్సిలింగ్ పూర్తి అయిన తరువాత (సాయంత్రము 7 గం॥ తరువాత) సీట్ల ఖాళీల వివరాలను సామాజిక వర్గాల ప్రకారముగా విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో పొందుపరచబడును. అభ్యర్థులు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌ను మాత్రమే చూడాలి. ఏ ఇతర వెబ్‌సైట్‌లో ఉన్న సమాచారమునకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయము బాధ్యత వహించదు.**
9. అడ్మిషన్ పొందిన అభ్యర్థులు వెంటనే కౌన్సిలింగ్ కేంద్రంలోనే వారికి కేటాయించిన పాలిటెక్నిక్ కౌంటర్‌లో నిర్ణీత ఫీజు చెల్లించవలెను. వారి ఒరిజనల్ సర్టిఫికెట్స్‌ను సబ్‌మిట్ చేయవలెను. లేనిచో వారి సీటు కేటాయింపు రద్దు చేయబడును.
10. **ఫీజుల వివరాలు : విశ్వవిద్యాలయ పాలిటెక్నిక్‌లైతే Rs. 12,810/- (Hostel deposits, Mess deposits, Room rent and establishment charges అదనము)**
**ప్రైవేట్ పాలిటెక్నిక్‌లైతే Rs. 17,810/- (Hostel deposits and Mess charges అదనము)**
11. ఇదివరకే ఏదైనా కళాశాలలో అడ్మిషన్ పొందినట్లైతే అభ్యర్థులు **కస్టోడియన్ సర్టిఫికెట్** తీసుకొని రావాలి.
12. విశ్వవిదాలయ పాలిటెక్నిక్‌లలో వసతి ఉన్నంతవరకే హాస్టల్ సౌకర్యము కల్పించబడును.
13. ఫీజు ఒకసారి చెల్లించిన తరువాత తిరిగి **వాపసు ఇవ్వబడదు.**

14. అభ్యర్థి తాను పొందిన అడ్మిషన్‌ను రద్దు చేసుకున్న యెడల కాన్సిలేషన్ ఫీజు **Rs. 2000/-** (**SC, ST, PH** అయితే **Rs. 1000/-**) ను చెల్లించి తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌ను పొందవలెను.
15. కౌన్సిలింగ్‌కు తమ సొంత ఖర్చులతో హాజరు కావాలి.
16. అభ్యర్థులు కౌన్సిలింగ్‌కు హాజరు అయ్యేటప్పుడు ప్రాస్పెక్టస్‌ను పూర్తిగా చదవాలి.
17. కౌన్సిలింగ్ ప్రక్రియ రాత్రి సమయము వరకు కూడా (late in the evening) కొనసాగవచ్చును అందువలన అభ్యర్థులు మరియు వారి తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవలెను.
18. **BC, SC & ST** అభ్యర్థుల యొక్క కుల ధృవీకరణ పత్రములను ఆయా సంబంధిత అధికారులు కౌన్సిలింగ్‌లో పరిశీలించి ఆమోదించిన తరువాత మాత్రమే సీట్లు కేటాయించబడును.
19. డిప్లొమా కోర్సులలో ప్రవేశము పొందిన అభ్యర్థులకు విశ్వవిద్యాలయము ఎటువంటి ఉద్యోగ హామీ ఇవ్వదు.
20. Special categories అనగా **NCC, CAP, PH, Sports** కేటగిరీలకు చెందిన సీట్లను ప్రత్యేక కౌన్సిలింగ్ ద్వారా మాత్రమే భర్తీ చేయబడును.
21. అభ్యర్థులు కౌన్సిలింగ్‌కు **ఒక గంట** ముందుగా హాజరు కావలెను.
22. కుల ధృవీకరణ పత్రము మరియు ఎస్.ఎస్.సి. మెమో (Caste certificate & SSC Memo) ఒరిజినల్‌తో పాటు రెండు జిరాక్స్ కాపీలను కూడా తమ వెంట కౌన్సిలింగ్‌కు హాజరు అయ్యేటప్పుడు తీసుకొని రావాలి.
23. అభ్యర్థులు అప్‌లోడ్ చేసిన సర్టిఫికెట్స్ అన్నింటినీ కౌన్సిలింగ్ సమయంలో తీసుకొని రావాలి. వాటిని మాత్రమే పరిగణించబడను.
24. **COVID-19 జాగ్రత్తలు: మాస్కులు ధరించుట, భౌతిక దూరము పాటించుట తప్పనిసరిగా పాటించాలి.**

**గమనిక:**

- తెలంగాణా ప్రభుత్వ నియమ నిబంధనలను ఎప్పటికప్పుడు అమలు చేయబడును.
- **ఇంటర్మీడియెట్ పాసైనవారు లేదా దానికంటే పై చదువులు చదివిన వారు అర్హు లు కారు.**
- ఫీజు ఒకసారి చెల్లించిన తరువాత తిరిగి వాపసు ఇవ్వబడదు. ఒకవేల అభ్యర్థి తన అడ్మిషన్‌ను రద్దు చేసుకున్న యెడల cancellation ఫీజు కూడా చెల్లించవలెను.
- అభ్యర్థి కౌన్సిలింగ్‌కు తన సొంత ఖర్చులతో హాజరు కావాలి.
- తల్లి కాని, తండ్రి కాని లేక సంరక్షకుడు కాని ఒక్కరు మాత్రమే అభ్యర్థితో కౌన్సిలింగ్‌కు హాజరు కావలెను.
- కౌన్సిలింగ్‌లో సీటు లభ్యమయితే వెంటనే ఫీజు మరియు ఒరిజినల్ సర్టిఫికెట్స్ సమర్పించాలి.
- డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించటంలో ఈ విశ్వవిద్యాలయం ఎలాంటి హామీ ఇవ్వదు

ఎస్. సుధీర్ కుమార్
రిజిస్ట్రార్